క్లుప్తంగా

వ్యవసాయం పాఠ్యాంశం క్షేత్రస్థాయి పరిశీలన



విద్యార్థులకు వ్యవసాయంపై ప్రత్యక్షంగా తెలియజేస్తున్న ఉపాధ్యాయుడు

చేగుంట(తూప్రాన్): మండలంలోని వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వ్యవసాయం పాఠ్యాంశం వివరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేయించారు. సమీప పంట పొలంలో నాట్లు వేస్తుండగా, విద్యార్థులకు నారును తీసి నాట్లు వేసే విధానం గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా హెచ్‌ఎం పరమేశ్వర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం



బండి సంజయ్‌కు సన్మానిస్తున్న కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): కామారెడ్డి జిల్లా పర్యటనకు వెళ్తూ రామాయంపేట వద్ద ఆగిన బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బండి సంజయ్‌కు పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్‌ను వారు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని, కొడపర్తి నరేందర్, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): కార్యకర్తలకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కామారెడ్డి రైతులకు మద్దతు తెలిపేందుకు హైదరాబాద్ నుండి వెళ్తున్న బండి సంజయ్ నార్సింగి మండల కేంద్రంలో ఆగి కార్యకర్తలను కలిశారు. కార్యక్రమంలో నరేశ్, వెంకటేశ్, శ్రీనివాస్, మల్లికార్జున్, రమేశ్, వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ధైర్యంగా ఉండాలి

శివ్వంపేట(నర్సాపూర్): సమాజంలో బాలికలు బాలికలు ధైర్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష అన్నారు. శుక్రవారం కస్తూర్బా బాలికల వసతిగృహంలో శుక్రవారం లింగ వివక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలు, యువతులపై అసభ్యకరంగా వ్యవహరించే వారిపై చట్టా ప్రకారం చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 100 డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల తదితరులు ఉన్నారు.

షీటీంపై విద్యార్థులకు అవగాహన

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం షీటీంపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే వివిధ రకాల మోసాలు, అఘాయిత్యాలు వంటి వాటి నుంచి తమను తాము కాపాడుకోవడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు షీ టీం పని చేస్తుందని మెదక్ షీ టీం ప్రతినిధి గంగమని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు ప్రమాదం పొంచి ఉందన్న విషయం పసిగట్టి వెంటనే అప్రమత్తమై అందుబాటులో ఉన్న వారికి సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక విభాగం కింద షీటీం ఏర్పాటు చేశామని హెల్ప్ లైన్లకు సమాచారం అందించి అవసరమైన సహకారం పొందాలన్నారు. విద్యార్థులు ఈ విషయమై కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. ఈ సదస్సులో పాఠశాల హెచ్‌ఎం ఖాజా అలీ, పీడీ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెండిలో ప్రభుత్వ భూమి సర్వే

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమి కోసం శుక్రవారం రెవెన్యూ సిబ్బంది మండలంలోని చెండిలో భూమిసర్వే చేశారు. మండల కేంద్రం శివ్వంపేటలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో కాలేజీ భవన నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుతం జెడ్పీహెచ్‌ఎస్‌లో కళాశాల కొనసాగుతోంది.

ప్లాట్ల పరిశీలన

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లి టీఎస్ఐఐసీ పరిశ్రమల భూ నిర్వాసితుల ప్లాట్ల స్థలాన్ని 'గడా' ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి సందర్శించారు. భూ నిర్వాసితులకు కేటాయించిన స్థలంలో భూమిని చదును చేసి, హద్దురాళ్ళను ఏర్పాటు చేశారు. మ్యాప్ ఆధారంగా రెండు, మూడు రోజుల్లో మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. తూప్రాన్ ఆర్డీఓ శ్యాంప్రకాశ్, టీఎస్ఐఐసీ ఇండస్ట్రీయల్ జోనల్ మేనేజర్ మాధవి, తహసీల్దార్ భిక్షపతి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు రవి, పెంటన్న, వెంకటేశ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్, పట్టణంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను 'గడా' ముత్యంరెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్యాంప్రకాశ్, కమిషనర్ మోహన్, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ పైపులైన్ లీకేజీ



చిల్వేర గ్రామ శివారులో పైపు లీకేజీతో బురదగుంతగా మారిన దృశ్యం



ముస్లాపూర్ గ్రామ శివారులో నీటి సరఫరా వాల్ నుంచి లీకేజీ అవుతున్న నీరు

అల్లాదుర్గం(మెదక్): మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. దీంతో అది బురదగుంటగా మారుతోంది. 15 రోజులుగా లీకేజీ అవుతుంటే అధికారులు, కాంట్రాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని చిల్వేర గ్రామ శివారులో వెంచర్ పక్కన మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. వెంచర్‌లోకి నీళ్లు పోతున్నా.. ఎవరు పట్టించుకోవడం లేదు. కనీసం అధికారులు, భగీరథ కాంట్రాక్టర్ కూడా మరమ్మతు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నీరంతా ప్రవహిస్తూ పెద్ద బురదగుంటగా మారింది.

- రోడ్డు పక్కనే లీకేజీ అవుతుంటే అధికారులు ఆటు వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు.
- ముస్లాపూర్ గ్రామ శివారులో తాగునీటి సరఫరా వాల్ నుంచి నీరు లీకేజీ అవుతుంది. లీకేజీతో తాగు నీరంతా కాల్వలా చెరువులో కలిసిపోతోంది.
- ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారే విమర్శలున్నాయి. స్వచ్ఛమైన తాగునీరు వృథాగా పోతుంటే పట్టించుకునే వారే దిక్కులేరు. పైపులైన్ లీకేజీ అయితే వెంటనే మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. పనులు చేపట్టడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



లీకేజీ నీరు చెరువులో కలుస్తున్న దృశ్యం

అధికారుల నిర్లక్ష్యం



పైప్‌లైన్ లీకేజీ నీరంత వృథాగా పోతోంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తే, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. 15 రోజులుగా లీకేజీతో బురదగుంటగా మారిన ఎవరు పట్టించుకోవడం లేదు.

– నర్సింలు, చిల్వేర గ్రామం

కలుషితమవుతున్న తాగు నీరు



పైపులైన పగిలి నీరు కలుషితమవుతుంది. నీటి లీకేజీతో ప్రజలు కలుషితమైన నీటిని తాగాల్సి వస్తుంది. ప్రజలు తాగాల్సిన తాగు నీరు చెరువులో కలిసి పోతోంది. మిషన్ భగీరథను పర్యవేక్షించాల్సిన అధికారులు ఎం చేస్తున్నారో వారికే తెలియాలి.

– విశ్వేశ్వర్, ముస్లాపూర్

అంగన్‌వాడీ కేంద్రం పునఃప్రారంభం



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అధికారులు, నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎంపీపీ వినోదరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత సమక్షంలో వారు అంగన్‌వాడీ కేంద్రాన్ని పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ శశిప్రభ, నోడల్ అధికారి విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో చిలప్‌చెడ్‌లో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండేవని, అంగన్‌వాడీ టీచర్ రిటైర్డ్ కావడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని మూసేశానని, సిబ్బందిని నియమించడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని పునఃప్రారంభించారన్నారు. ఈ కేంద్రాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లించాలి



మాట్లాడుతున్న వెంకట్‌రామిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తేనే కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి, మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా పలువురు రైతులు తీసుకున్న మొండి బకాయిలు కోటి రూపాయలు వరకు ఉన్నాయని వాటి వసుళ్ల కోసం డైరెక్టర్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణాకర్, డెరెక్టర్లు యాదగౌడ్, సునీతా, వీరాస్వామి, అంజిరెడ్డి, పెంటాగౌడ్, బలవంతరెడ్డి, నర్సింలు, విరేషం ఉన్నారు.

విరాళం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రూ.50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, వీరేశం, పోచయ్య తదితరులు ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గంగాధర్, జిల్లా ఆకడమిక్ కన్వీనర్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చండూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ కేలండర్‌ను నోడల్ అధికారి విఠల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 317 జీఓ ప్రకారం నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్‌లను నియమించాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కోశాధికారి మోహన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్, కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా కార్యనిర్వహక సభ్యుడు రమేష్, ఉపాధ్యాయులు నాగరాణి, రుక్మిణి, ఉమారాణి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ 'బూత్‌స్థాయి' సమావేశాన్ని విజయవంతం చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది రాజశేఖర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, మెదక్ నియోజవర్గ కన్వీనర్ ఎక్కలదేవి మధులతో కలిసి మాట్లాడుతూ.. శనివారం ఏకకాలంలో తెలంగాణ రాష్ట్రంలో నియోజవర్గ కేంద్రాల్లో జరగనున్న బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా మాట్లాడనున్నారని తెలిపారు. మెదక్ సాయి బాలాజీ గార్డెన్‌లో జరిగే బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి మెదక్ అసెంబ్లీ పాలక్‌గా నియామకమైన ఎంపీ ధర్మాపూరి అరవింద్ హాజరు అవుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, మెదక్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాజు, నాయకులు నర్సింలు, నరేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.


కౌడిపల్లి(నర్సాపూర్): వచ్చే ఎన్నికల్లో నర్సాపూర్‌గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ గంగిరెడ్డి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలో మండల బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రాకేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం పనిగా పెట్టుకుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను వాడుకుంటూ పక్కదారి పట్టిస్తున్నారన్నారు. అమరుల ప్రాణత్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో లక్ష్యం నెరవేరడంలేదన్నారు. ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా కార్యదర్శి నాగరాజు, నర్సాపూర్ మున్సిపాల్ కౌన్సిలర్ రాజేందర్, వెల్మకన్నా ఇన్‌చార్జ్ సర్పంచ్ రాజేందర్, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 18 లోపు సెమిస్టర్ ఫీజు చెల్లించాలి

నర్సాపూర్‌రూరల్: డా.బీ.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు 1వ సెమిస్టర్, మూడో సెమిస్టర్, 5వ సెమిస్టర్ పరీక్ష ఫీజు ఈ నెల 18 లోపు చెల్లించాలని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.దామోదర్, డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో–ఆర్డినేటర్ ఎల్.నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న మొదటి సెమిస్టర్, ఫిబ్రవరి 20న 3వ సెమిస్టర్, ఫిబ్రవరి 27న 5వ సెమిస్టర్ పరీక్షలు మొదలవుతాయి. సమాచారం కోసం 73829 29736 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

◆ శివుడి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో శివాలయ ఆవరణలో ధ్యానముద్ర శివుడి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోశ్ , వార్డుమెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

◆ టీజీయూజీ సెట్‌కు దరఖాస్తుల స్వీకరణ

కొల్చారం(నర్సాపూర్): ఎస్సీ, ఎస్టీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు టీజీయూజీ సెట్ నిర్వహిస్తున్నట్లు మెదక్ (కొల్చారం) గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శిరీష శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, ఫిబ్రవరి 5 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. ఇందుకోసం వచ్చే మార్చ్‌లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. వివరాల కోసంwww.tgtwgurukulam.telangana.gov.in లేదా https://www.eis.ac.in సంప్రదించాలన్నారు.

◆ ముమ్మరంగా అభివృద్ధి పనులు

శివ్వంపేట(నర్సాపూర్): తండా వాసుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు బిక్యా పంచాయతీ సర్పంచ్ సుమలతరాజ్‌కుమార్, ఎంపీటీసీ గోవింద్ అన్నారు. సిత్యా తండాలో శుక్రవారం రక్షితవాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధుల సహకారంతో తండాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు రాంచెందెర్‌నాయక్, దేవ్లానాయక్, విజయ్ సింగ్ తదితరులు ఉన్నారు.

◆ పేటెంట్స్ హక్కులపై వర్క్ షాపు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కాలేజీలో శుక్రవారం రాజీవ్‌గాంధీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సంస్థ సహకారంతో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ పేటెంట్స్ డిజైన్ ఫైలింగ్ అంశంపై సదసు నిర్వహించారు. సదస్సులో నాగపూర్‌కు చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్స్ డాక్టర్ భరత్ సూర్యవంశీ మాట్లాడుతూ.. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ టీపీటీఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో శుక్రవారం టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు శివశంకర్, సంజీవయ్య ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ 2023 నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఇందులో టేక్మాల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వసంత, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రవణ్ కుమార్, చాంద్‌పాషా, సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

◆ పంటల పరిశీలన

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లి గ్రామంలో జొన్న, ఉల్లిగడ్డ పంటలను స్థానిక ఏఓ జావిద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సమయంలో ఎక్కువగా జొన్నపంటలో మొవ్వ పురుగు నివారణ కోసం క్లోరంత్ర నిలిప్రోల్ 60 ఎంఎల్ ఎకరా చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. ఏఈఓ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యార్థికి ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శాలిపేట గ్రామానికి చెందిన విద్యార్థి శ్రీజ కుటుంబ భారంతో చదువు మధ్యలోని మానేసీ బీడీ వర్కర్‌గా మారగా ప్రతీ నెల రూ. 5 వేలు అందిస్తానని మాట ఇచ్చిన డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. దీంతో మొదటి నెల సాయంగా శుక్రవారం వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థి శ్రీజకు రూ. 5 వేలు అందించారు.

◆ 108 వాహనం ఆకస్మిక తనిఖీ

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో 108 వాహనాన్ని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనం ఉన్న సౌకర్యాలు, సిబ్బంది పని తీరుపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎం జాన్ షాహిద్, మహేశ్, పైలెట్‌లు చంద్రమోహన్ చాంద్ పాషా, ఈఎంటీలు శ్రీకాంత్, ఆశయ్య ఉన్నారు.

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ 108 అంబులెన్స్ హహనాన్ని అధికారులు శుక్రవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహీద్, ఎమర్జెన్సీ మేనేజర్ మహేశ్, నర్సాపూర్ 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ ఎమ్మెల్యేకు ఆహ్వానం

నర్సాపూర్: పట్టణంలోని దర్గా వద్ద చేపట్టే ఉర్సుకు హాజరు కావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి శుక్రవారం ఉర్సు నిర్వాహకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నయామొద్దీన్, దర్గా ముత్తవల్లి యూనూస్‌ఖాన్, మైనార్టీ నాయకులు ఆహ్వాన పత్రం అందజేశారు.

◆ ఎంపీపీ సమావేశం వాయిదా

రామాయంపేట(మెదక్): తగినంత కోరం లేకపోవడంతో శుక్రవారం జరగాల్సిన స్థానిక ఎంపీపీ సర్వసభ్య సమావేశం 10వ తేదీకి వాయిదా పడింది. మెదక్ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మెదక్ తరలి వెళ్లడంతో సమావేశానికి ఎవరూ హాజరు కాలేదు. మొత్తం ఏడుగురు ఎంపీటీసీ సభ్యులకు గాను ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. దీంతో అరగంట పాటు వేచిచూసిన ఎంపీడీఓ కోరం లేకపోవడంతో ఈనెల 10వ తేదీకి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తహసీల్దార్ మన్నాన్, పలు శాఖల అధికారులతో పాటు లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు పాల్గొన్నారు.

◆ ఘనంగా మల్లికార్జునస్వామి జాతర



నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లిలో వెలసిన శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా శుక్రవారం గణపతి పూజ, సుప్రభాత సేవ, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పాచి బండ్లను ఊరేగించారు. కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్, సర్పంచ్ కృష్ణ, ఉదయ్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ అభ్యర్థులకు న్యాయం చేయాలి

పాపన్నపేట(మెదక్): పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు న్యాయం చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ అర్హత పరీక్షలో వచ్చిన తప్పుడు ప్రజలకు మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కఠినమైన అభ్యర్థులకు పెట్టడం సరికాదన్నారు. రన్నింగ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ఇతర ఈవెంట్లతో సంబంధం లేకుండా ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఈ విషయంలో సీఎం కేసీఆర్ జోక్యం చేసుకోవాలని కోరారు.

అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతత

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అయ్యప్ప ఇరుముడిలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతతతో దైవచింతన లభిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట నుంచి కేరళ రాష్ట్రం శబరిమలకు తరలివెళ్తున్న అయ్యప్ప భక్తులతో మాట్లాడుతూ.. శబరిమలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ నూతన బస్సు సౌకర్యాన్ని కల్పించిందని, భక్తులు క్షేమంగా వెళ్లి రావాలని ఆయన సూచించారు. అనంతరం గురుస్వామి రామచంద్రాచారి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ నిర్వహించి, శబరిమలకు వెళ్లే అయ్యప్పలకు ఇరుముడులు ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు, గురుస్వాములు వెంకట్రావ్, రామన్న, పరంధాం, రామ్మూర్తి, శ్రీహరి, సాయిరాం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, బూర్గుపల్లి సర్పంచ్ సరితమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలి



క్రీడాప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో తప్పనిసరిగా క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. శుక్రవారం ఆమె గన్యా తండాలో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం, గౌతాపూర్‌లో ఏర్పాటు చేసిన మినీ పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లెప్రకృతి వనంలో మొక్కలు బాగున్నాయన్నారు. కాగా పీపీవీలోని కలుపు మొక్కలు తొలగించాలని, అదేవిధంగా మొక్కల చుట్టూ నీళ్ల ఆగేందుకు గుంతలు తీయించాలని చెప్పారు. ప్రస్తుతం నాట్ల సీజన్ కావడంతో కూలీలు రావడం లేదన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గన్యా తండా సర్పంచ్ శంకర్ నాయక్, కార్యదర్శి నిర్మల, గౌతాపూర కార్యదర్శి దుర్గ, ఈసీ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాలకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు'



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్‌ఎస్ నాయకులు అధికార మదంతో ప్రభుత్వ, దేవాలయ, వక్ఫ్ భూములను కబ్జాలకు పాల్పడుతున్నారని బీజేపీ నర్సాపూర్ నియోజకవర్గ పాలక్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోమారం గ్రామంలో బూత్‌స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి నుంచి కమిటీలు పూర్తి చేసి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సినియర్ నాయకులు సింగాయిపల్లి గోపి, గడ్డం రాజేందర్‌రెడ్డి, నాగరాజు, రవిగౌడ్, అశోక్ సాదుల, నరేష్, బాలరాజు తదితరులు ఉన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



కొల్చారం(నర్సాపూర్): తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



మనోహరాబాద్(తూప్రాన్): తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్కీం వర్కర్లు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ డివిజన్ సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ తహసీల్దార్ చంద్రశేఖర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): స్కీం వర్కర్‌ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి విమర్శించారు. మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి అసిఫ్, సునిత, స్వర్ణలత, ప్రమీల, ప్రేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): స్కీమ్ వర్కర్ల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం రక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. ఆశవర్కర్లు తహసీల్దార్ కార్యాలయ అధికారులకు కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు దేవమ్మ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): స్కీంవర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ తహసీల్దార్ కమలాద్రికు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో స్వరూప, లక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రామాయంపేట(మెదక్): ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయం వద్ద శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకురాలు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పునీత్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎల్లవ్వ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు నిర్వహించారు.

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో పాలక వర్గ చైర్మన్ బాలాగౌడ్, ఈఓ శ్రీనివాస్, రైసస జిల్లా అధ్యక్షుడు సోములు, మండల టీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఏడుపాయల కమాన్ వద్ద యువజన టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన వారిలో జెడ్పీటీసీ మాధవిరాజు, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, ఆర్‌ఎస్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలున్నారు.